YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,
Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com
Vol. 1 Issue. 3 February -2025 ISSN No. Applied



# తెలుగు నేలపై పొడుపు కథల ప్రభావం

**Y. శివకాశి**

II బి ఏ (ECO)

Dr. L.H.R. GDC Mylavaram
Cell: 8977677319
sivakasiyadavalli@gmail.com



**1.0.ఉపోద్ఘాతం:**

పొడుపు అంటే పోద్దు, సూర్యుడు, జ్ఞానం, అని అర్థం. సంస్కృత భాషలో మొదటిగా పొడుపు కథలు కనిపిస్తున్నాయి. ఈ పొడుపు కథలు వేదాల్లో గుర్తిచటం జరిగింది. ఈ పొడుపు కథలు అనేవి జానపదాల నుంచి పుడతాయి. పొడుపు కథ అంటే చిక్కు ముడులతో కుడినది " పొడుపు కథ" ముడి విప్పితేనే దాని భావం మనకు తెలుస్తుంధి. పొడుపు కథలు , యక్ష ప్రశ్నలు ఒకే మాదిరిగా ఉంటాయి. యక్షుడడిగిన ప్రశ్నలు ధర్మరాజు కాలం నాటివి. పాండవుల నాటి కథ అనే మాట తెలుగునాట వినిపించడం అతి ప్రాచీన కాలాన్నే సూచిస్తోంది. పొడుపు కథ నిగూఢార్ధ భావాలు కలిగి ఉంటుంది.

ఉక్తి వైచిత్రి అవశ్యం. చిత్ర కవిత్వం ఉంటూంది. కళాత్మకమైన గుణాలు ఉంటాయి. చెప్పబడే విషయం, పొడుపు కథ ఒక జటిల ప్రశ్న. ఉద్దేశ పూర్వకంగా కల్పింపబడి ఉంటుండది. ఎదుటి వారిని తికమక పెట్టే గుణం సహజం . నిజం మరుగుపుచ్చే వక్రోక్తి తప్పనిసరిగా ఉంటుంది. సూత్రప్రాయమైన ఆరంభాంశం ముగింపూ ఉంటాయి. తప్పు త్రోవపట్టించే కథనం తప్పదు. రూపక సాన్నిహిత్యం అధికం. అస్పష్టత కొన్ని చోట్ల కొట్టవచ్చీనట్లూ కనిపిస్తుంది.

**2.0. కీలకపదాలు:**

జానపదులు, సామెతలు, చిక్కుముడి, పొడుపు కథలు, జాతీయాలు, వ్యావహారిక భాష, పల్లెలు

**3.0.పొడుపు కథ పుట్టు పూర్వోత్తరాలు :**

సూర్యోదయాన్ని పోద్దు పొడుపు అంటాం. చీకటి తర్వాత వెలుగు. పొడుపు కథ అంటే జ్ఞానోదయమే మరి. కానీ అన్ని అక్షరాల్లో ఈ పొడుపు కథలు ఉండవు. "తెలుగు భాషా సాహిత్యం పొడుపు కథలకు ప్రత్యేకత స్థానం మరుయు అగ్రగణ్య స్థానంలో పొడుపు కథలు ఉన్నాయి."1 వీటి సృష్టి కర్తలు పల్లె ప్రజలే. పండితులకు, ఋషులకు ,మునులకు, వీటిపై ఆసక్తి కలగడం వల్ల పద్యాలలోనూ పొడుపు కథలు ఉన్నాయి, విజ్ఞానం, వినోదం, ఆశక్తి కలిగించే పొడుపు కథలంటే యిష్టపడని వారందరు. ఇది పల్లె ప్రజలకు ఒక వినోదంతో కూడిన ఆట. మరియు ఇది ఈ ఆట పేరు చిక్కుముడుల ఆట అని కూడు అంటారు. పొడుపు కథలో చమత్కారం, నిగూఢ భావం ఇమిడి ఉండటమే దీనికి కారణం. ఏలాగైనా ఇందులో ఉన్న రహస్యన్ని తెలుసు కోవాలనే కుతూహలం

ఒక వైపు దీని గుట్టు విప్పి తన తెలివితేటలు నిరూపించుకోవాలనే తపన ఒక వైపు మనల్ని పొడుపు కథల వైపు మనిషిని ఆకర్షించబడతాయి.

ఆలోచన శక్తిని పదును పెట్టె పొడుపు కథలంటే పిల్లలు ఏక్కువగా యిష్టపడతారు పిల్లలకు రకరకాల పొడుపు కథలు చేసి వారి మేధడున పదునుపెట్టాలి. సాంప్రదాయకంగా, ఆనవాయితీగా వస్తున్న పొడుపుకథలనే కాకుంటే ఆదునిక కాలానికి సంబందించిన విషయాలపైన పొడుపు కథలు తయారుచేసి ప్రచారం చేయాలి. పిల్లల చేత వారి సృజనాత్మకత పెంచుటకు కొన్ని పొడుపు కథలు తయారు చేయించాలి. పొడుపు కథలో లయ, ప్రాస, రాగం, వంటివి ఉంటాయి. జ్ఞాపకం పెట్టుకోవటానికి అనువైన పద వాక్య విన్యాసం ఉండాలి. మరీ కష్టంగా ఉండకూడదు. చాలా సులభంగా ఉండకూడదు. కొద్ది సేపు ఆలోచించగానే అర్దమత్తేటట్లు ఉన్నప్పుడే ఆసక్తి కలుగుతుంది. మరీ కష్టంగా ఉంటే మనం చెప్పలేమనే ఆలోచనవచ్చి ఆసక్తి కోల్పోతారు. వారిని మనం ఆసక్తి కలిగించాల అంటే సులభరీతిలో ఉండే ప్రశ్నలను మనం పొదుపు కథలను అడిగితే వారికి ఆసక్తి కరంగా ఉటుంది.

**4.0. పొడుపు కథ రూపకల్పన :**

ముందుగా ఏ విషయం పై పొడుపు కథలను తయారు చేయలునుకుంటామమో దాని గుణగణాల గురించి నాలుగు వాక్యాలు రాసులవ్వాలి. ఆవాక్యాలను లయ బద్ధంగా ఉండేటట్లు తయారు చేసుకోవాలి. ఒక వాక్యం లోనూ రెండు , మూడు వాక్యాలలోనూ ఉండవచ్చు. అవి: పేనా, చాక్లేట్, సైకేల్, టీచర్, పెన్ను, రేడియో, సినిమా, టెలిఫోన్, టి. వి, ఇలాంటి వాటిపై పొడుపు కథలు పిల్లలు సన్నిహిత్యంగా ఉంటాయి.

**ఉదాహరణ:**

"పెన్ను" పై పొడుపు కథలు తయారు చేయాలంటే , దాని లక్షణాలను ఈ క్రింది విధంగా రాసుకోవాలి.

1. చిన్న కర్రపుల్ల ఆకారంలో ఉంటుంది.
2. లోన రంగు ద్రవం ఉంటుంది.
3. లోన డొల్లగా ఆకారంతో ఉంటుంది.
4. చివర నాలిక ఉంటుంది.
5. కాగితం పై కదిలిస్తూ ఉంటే రాస్తుంది.
6. కవులు ఉపయోగించితే. కత్తి కంటే గొప్పది.

**5.0.అక్షరములతో పొడుపు కథలు:**

అక్షరాలు మొత్తం అనగా "52 " ఉంటాయి. యాభైరెండు అక్షరాలకు పొడుపు కథలను ఈ క్రింద వివరించటం జరుగుతుంది.

**అ – అక్షరం:**

1. అడ్డగోడ మీద బుడ్డ చెంబు ఏమిటి ?

జ. ఏద్దు మూపురం

2. అడవిలో పుట్టింది, అడవిలో పెరిగింది, మాఇంటి కొచ్చింది, తైతక్కలాడింది ఏమిటి?

 జ. చల్లకవ్వం

3. అడవిలో అక్కమ్మ తల విరగబోసుకుంది ఏమిటి?

 జ. ఈత చెట్టు

4. అడవిలో అక్కమ్మ పసుపు గుడ్డలు ఆరేసి ఏమిటి?

**జ.** తంగేడి పూలు

5. అమ్మ అంటే లాలూస్తాయి, నాన్న అంటే కాలవవు ఏమిటి?

జ. పెదవులు

6. అన్నేసి చూడు, నాన్నేసి చూడు ఏమిటి?

జ. ఉప్పు

7. అన్ని ప్రేమలకన్నా ,మీన్నైన ప్రేమ ఏమిటది?

జ. తల్లిప్రేమ

8. అడ్డం కొస్తే చక్రం –నిలువు కొస్తే శంఖం ఏమిటి?

 జ. ఉల్లిపాయ

**ఆ – అక్షరం:**

1. ఆకాశంలో ఏగురుతుంది కానీ పక్షి కాదు ఏమిటి?

 జ. విమానం

2. ఆకాశాన అంబు, అంబులో చెంబు, చెబులో చారెడు నీళ్ళు ఏమిటి?

జ. టెంకాయ

3. ఆకాశ పక్షి ఏగురుతూవచ్చి, కడుపులో చొచ్చి లేపింది పిచ్చి ఏమిటి ?

 జ. కల్లు

4. ఆకాశంలో చెట్టు - చెట్టు నిండాపువ్వులు ఏంత కొట్టినా రాలవు ఏమిటి?

 జ. నక్షత్రాలు

**ఇ - అక్షరం:**

1. ఇంతంతాకు బ్రహ్మాంతాకు పెద్దలు పెట్టిన పేరంటాకు ఏమిటి?

 జ. మంగళ సూత్రం

2. ఇల్లంతా తిరుగుతుంది,మూలాన కూర్చుటుంది ఏమిటి?

 జ.చీపురు

YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH) QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,
Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com
Vol. 1 Issue. 3 February -2025 ISSN No. Applied

3. ఇంతింతుకు ఇస్తరాకు రాజులు మెచ్చిన రత్నాలకు ఏమిటి?

 జ. తామలపాకు

**ఉ – అక్షరం:**

1. ఉద్యోగం సద్యోగం లేదు ఊరంతా వ్యాపకమే ఏమిటి?

 జ.కుక్క

2. ఉడికిందొకట, ఉదకందొకటి, కలిందొకటి, కలందొకటి, ఏమిటి?

జ. వక్క, ఆకు, సున్నం, పొగాకు

**ఊ- అక్షరం:**

1. ఊరంతటకి ఒక్కటే దుప్పటి , ఏమిటి?

జ. ఆకాశం

2. ఊరంతా నాకీ మూలన కూర్చుంది, ఏమిటి?

జ. చెప్పులు

**ఏ- అక్షరం :**

1. ఎర్రని చుక్క రెండు పాయల మద్యలో కూర్చుంది ఏమిటి?

జ. సింధూరం [కుంకుమ]

**ఐ -అక్షరం :**

1. ఐదుగిరిలో చిన్నోడు, పెళ్ళికి మాత్రం పెద్దోడు ఏమిటి?

జ. చిటికిన వేలు

2. ఐదు తంత్రాలు గలది, పిల్లలకు మహాఇష్టమైనది ఏమిటి?

జ. పంచతంత్రం

**ఓ- అక్షరం :**

1.ఓ హాలయ్యా –వల్లంతా గరుకయ్య-కరకర కోస్తే కడుపంతా తీపయ్యా! ఏమిటి?

జ. పనస పండు

**అం-అక్షరం:**

1. అందమైన గోపురం-మధ్య దూలం – మంచి గాలి లోనికెళ్ళీ చెడ్డగాలి బయటకొచ్చు ఏమిటి?

జ. ముక్కు

2. అందమైన వస్త్రం పై అన్ని వాడియాలే ఏమిటి?

జ. ఆకాశంలో నక్షత్రాలు

**క-అక్షరం:**

1. కిటకిట తలుపులు,కిటారి తలుపు,ఏప్పుడు తేసిన చప్పుడు కావు, ఏమిటి?

జ. కనురెప్పలు

2. కొండల్లో పుట్టి కొనల్లో నడిచి, సముద్రంలో చేరే సెరజాన ఏమిటి?

జ. నది

**చ-అక్షరం:**

1. చిటారు కొమ్మన మిటయి పోట్లం ఏమిటి?

జ. తేనెపట్టు

2. చుట్టింటికి మొత్తెలేదు ఏమిటి?

జ. కోడిగుడ్డు

**డ-అక్షరం:**

1.డబ్బా నిండ ముత్యాలు ఏమిటి?

జ. దానిమ్మ కాయ

**త-అక్షరం:**

1. తిత్తిలో నుండి తీయగలమేమో గాని పొయ్యలేము ఏమిటి?

జ పాలు

2. తెల్లని బంతి చల్లని బంతి అందని బంతి ఆడని బంతి ఏమిటి?

జ. జాబిలి

3. తెల్లని విస్తరిలో నల్లని మెతుకులు ఏమిటి?

జ. అక్షరాలు

**ద- అక్షరం:**

**1. దేశాదేశాలకు ఇద్దరే రాజులు** ఏమిటి?

జ. సూర్యుడు, చంద్రుడు

**న -అక్షరం:**

1. నల్లని చెనులో తెల్లని **దారి**. ఏమిటి?

జ. పాపిడి

2. నీటి ఒరుగు –రాతి బురద ఏమిటి?

జ. ఉప్పు-అన్నం

**ప-అక్షరం:**

1. పలుకుగాని పలుకు – ఏమిటి?

జ. వక్క పలుకు

2.పచ్చ పచ్చని తోటలో ఏర్ర ఏర్రని సిపాయిలు ఏమిటి ?

జ. మిరప పండ్లు

**బ-అక్షరం:**

1. బంగారు భరిణలో రత్నాలు -పగుల గోడితేగాని రావు ఏమిటి?

జ. దానిమ్మ పండు

**భ-అక్షరం:**

1. భూమిలో పుట్టింది- భూమిలో పెరిగింది-రంగేసుకోచింది రామచిలుక ఏమిటి?

జ. ఉల్లిగడ్డ

**మ-అక్షరం:**

1. మూడు కళ్ళుంటాయి కానీ ఈశ్వరుడు కాదు ఏమిటి?

జ. కొబ్బరి కాయ

2. ముక్కుతో చూడగలం-కంటితో చూడలేము ఏమిటి?

జ. వాసన

**య-అక్షరం:**

1. యంత్రం కానీ యంత్రం-కాదిది మంత్రం ఏమిటి?

జ. సాయంత్రం

2. యర్రని రాజ్యం,నల్లని సింహాసనం,ఒక రాజు ఎక్కితే ఒకరాజు దిగుతాడు ఏమిటి?

జ. అట్లు(దోసలు)

**ర-అక్షరం:**

1. రెక్కలు ముయ్యని పక్షి-రెప్పలు ముయ్యని జాణ ఏమిటి?

**జ.** తూనీగ,చేప

2. రాతి శరీరం –మధ్యలో నోరు –తిరుగుతూ ఉంటుంది. తింటూ కక్కుతుంది ఏమిటి?

జ. తిరగలి

**ల-అక్షరం:**

1. లోకమంతటికి ఒక్కటే పందిరి -ఒక్కటే అరుగు ఏమిటి?

జ. ఆకాశము భూమి

2. లక్ష్మీ దేవి పుట్టకముందు ఆకు లేని పంట పండింది. ఇప్పటికీ ప్రతీయింట వుంది. ఏమిటి?

జ. ఉప్పు

**వ-అక్షరం:**

1 . వందమంది అన్నదమ్ములు-కట్టిపడేస్తే-కావాల్సినప్పుడు కదులుతారు
దుమ్ము ధూళి దులుపుతారు ఏమిటి?

YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY - OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony, Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com
Vol. 1 Issue. 3 February -2025 ISSN No. Applied

జ. చీపురుకట్ట

2. వానొస్తే పడగవిప్పు -ఎండ వస్తే పడగవిప్పు -గాలొస్తే గడగడ వణుకు ఏమిటి?

జ. గొడుగు

**శ -అక్షరం:**

1. శాస్త్రం చెన్నప్ప,నేల గీరప్ప,మూల నక్కప్ప ఏమిటి?

జ. పార

2. శిత్తిలో ఇద్దరు దొంగలు కూర్చున్నారు ఏమిటి?

**జ. వేరుశనక్కాయ**

**6.0. ముగింపు:**

భాష కమ్మదనం పొడుపు కథల్లో పరిమళిస్తుంది. జానపదులు తమ విరామ సమయాల్లో ఈ పొడుపు కథలను అల్లుతూ, విప్పుతూ కాలక్షేపం చేస్తుంటారు. భాష మనుగడకు పొడుపు కథలు ఎంతగానో తోడ్పడతాయి.

**7.0. పాద సూచికలు :**

1. ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, తెలుగు పొడుపు కథలు, పుట సంఖ్య- 16

**8.0. ఆధార గ్రంథాలు :**

1. . ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, తెలుగు పొడుపు కథలు, తెలుగు అకాడమి, హైదరాబాద్.

2. తెలుగు వికిపిడియా.

`